ఆరోగ్య సురక్షతో మెరుగైన వైద్యం

కనిగిరి రూరల్: కుటుంబంలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని తక్కెళ్లపాడు సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ పోతు రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రజారోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి.. ప్రజలకు అండగా నిలబడి భరోసా కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మండల అధ్యక్షుడు సంగు సుబ్బారెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీలు గాలిబోయిన ధనుంజయ్, లక్కిరెడ్డి లక్ష్మీరెడ్డి, మాజీ సర్పంచ్ యాకోబు, శెట్టిపల్లి కొండయ్య, కూరాకు పెద్ద సుబ్బయ్య, పెద ఓబులు, వైస్ సర్పంచ్ కోటిరెడ్డి, మల్లికార్జున, మన్నం నాగార్జునరెడ్డి, సీహెచ్ఓ పులి నాగముణెమ్మ, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, ఈఓఆర్డీ అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు, వైద్యులు పాల్గొన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులు రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

వైద్య శిబిరాన్ని పరిశీలించిన జెడ్పీటీసీ

మండలంలోని తక్కెళ్లపాడు పంచాయతీలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు నారాయణరెడ్డి, సంగటి మహేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

సీఎస్‌పురం (పామూరు): జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు గ్రామాల్లోనే మెరుగైన కార్పొరేట్ వైద్యసేవలు అందుతున్నాయని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావు అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం సర్పంచ్ శ్రీరామ పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన ఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించారు. ధనిక, పేదా తేడాలేకుండా అందరికీ మెరుగైన వైద్యసేవలు అందించడమే ఆరోగ్యసురక్ష లక్ష్యమన్నారు. వైద్యశిబిరంలో డాక్టర్లు మురళి, రాజేష్, నరేంద్ర, శ్రీరమ్యలు 364 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. అనంతరం ఐసీడీఎస్‌స్టాల్‌లో పౌష్టికాహారాన్ని పంపిణీచేశారు. సర్పంచ్ శ్రీరామ పద్మావతి, ఈవోపీఆర్డీ కే.సుందరరామయ్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, జిల్లా కార్యదర్శి పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, పీఎస్.రాంప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్.బజాజ్‌బుజ్జి, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు మేడెబోయిన అటేలయ్య తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ కె.లలిత, సర్పంచ్ సానికొమ్ము మధుసూదన్ అన్నారు. హనుమంతాపురం గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎస్.మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేససి స్పెషలిస్టు వైద్యులతో పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి అవసరమైతే చికిత్సచేయిస్తారన్నారు. ఎంపీటీసీ తానిగుండాల తిరపతరెడ్డి, ఎంపీడీఓ కె. లలిత, ఏఓ క్రిష్టారావు, వైద్యులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష తో ఇంటివద్దకే వైద్యం అందిస్తున్నారని ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని కొట్టాలపల్లి సచివాలయం పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడమే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. ఎంపీడీఓ టి సుకుమార్, ఎంఈఓ దాసుప్రసాద్, జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, సర్పంచ్ రామన అంకమ్మ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్, రామన భాస్కర్‌రెడ్డి, బొబ్బా వెంకటరెడ్డి, చిలకల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

పీసీపల్లి: వైద్యం పేదలకు భారం కాకూడదని ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిత్యం కృషి చేస్తున్నారని ఎంపీపీ అత్యాల జపన్య తెలిపారు. మండల పరిధిలోని చింతగుంపల్లి పంచాయతీలో ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, ఈఓఆర్డీ మల్లేశ్వరి, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు భూమిరెడ్డి కొండారెడ్డి, సర్పంచ్ పాలగిరి బాలిరెడ్డి, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, రైతు సంఘ అధ్యక్షులు ఉండేల వెంగల్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

పామూరు: జగనన్న సురక్షతో ఆరోగ్య గ్రామాల కల సాకారమవుతుందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని తూర్పుకట్టకిందపల్లెలో బుధవారం ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీపీ, నాయకులు ప్రారంభించారు. డాక్టర్లు రవళి ప్రియాంక, రవికుమార్, నరేంద్ర 426 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, సర్పంచ్ నీరుకట్టు వేణు, శ్రీనివాసులు, నీరుకట్టు హరిబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, ఇతర నేతలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కట్టకిందపల్లెలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ, నేతలు



సీఎస్‌పురంలో మందుల కిట్‌ను అందజేస్తున్న జెడ్పీటీసీ, తహసీల్దార్, ఎంపీడీఓ



కొట్టాలపల్లిలో వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీలు

నాణ్యమైన విద్యుత్ సరఫరానే లక్ష్యం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- చింతలపాలెంలో రూ 2 కోట్లతో జరిగే విద్యుత్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- పట్టణంలో నాల్గు ప్రాంతాల్లో రూ. 4 కోట్లతో ఆధునీకరణ పనులు

కనిగిరి రూరల్: గ్రామీణ ప్రాంతాల్లోని వినియోగదారులకు నాణ్యమైన, మెరుగైన, నిరంతరం త్రీఫేస్ విద్యుత్ సరఫరాకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పట్టణంలోని చింతలపాలెంలో రూ.2 కోట్లతో చేపట్టనున్న విద్యుత్ ఆధునీకరణ పనులను బుధవారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం, కాశిరెడ్డి కాలనీ, కాశీపురం, చింతలపాలెం పరిధిలోని వార్డుల్లో గ్రామాల్లో సుమారు రూ.4 కోట్లతో ఆధునీకరణ పనులకు శ్రీకారం జరిగినట్లు తెలిపారు. నూతన విద్యుత్ పోల్స్ ఏర్పాటు, నాణ్యమైన విద్యుత్ తీగలు, త్రీఫేస్ లైన్, 100 కేవీ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు ఇలా అనేక రకాల విద్యుత్ ఆధునీకరణ పనులు జరుగుతాయన్నారు. నియోజకవర్గంలో రూ.5 కోట్లతో రెండు సబ్ స్టేషన్లు (కనిగిరి అర్బన్ కాలనీ, హెచ్‌ఎంపాడు మండలం గాయంవారిపల్లిలో) పూర్తయ్యాయని, మరో రెండు (కనిగిరి, మోపాడు) సబ్‌స్టేషన్ల పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. విద్యుత్ ఎస్ఈ కేవీజీ సత్యన్నారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆర్డీఎస్ఎస్ స్కీం కింద రూ.844 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో త్రీఫేజ్ సరఫరా, విద్యుత్ ఆధునీకరణ పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. రూ.38 కోట్లతో 5 వేల జనాభా కంటే అధికంగా ఉన్న గ్రామాల్లో తొలి విడత పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి పెరుగు మురళీ కృష్ణా, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, తమ్మినేని సుజాత, నల్లబాల రత్తమ్మ, వాసవీ సత్రసముదాయ జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, విద్యుత్ ఈఈలు కట్టా వెంకటేశ్వరరావు, ఎం హరిబాబు, డీఈఈ ఆర్ ఉమాకాంత్, కౌన్సిలర్లు, జేసీఎస్ కన్వీనర్ వేల్పుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: మండల పరిధిలోని వేములపాడు, గాయంవారిపల్లి పంచాయతీల మధ్యలో రూ.2 కోట్ల నిధులతో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఎమ్మెల్యే బుర్రా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యమన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఏడీ ఉమాకాంత్, ఏడీ గాయం వినయ్‌రెడ్డి, డీఈ హరిబాబు, సర్పంచ్ గాయం రామక్రిష్టారెడ్డి, వైస్ ఎంపీపీ కొదమల బెంజి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు తానిగుండాల తిరుపతరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ఎస్సీ సెల్ గురుప్రసాదు, మండల మహిళా సంఘ అధ్యక్షుడు కస్తాల బేబి, ఆదినారాయణరెడ్డి, తిరుపతయ్య, ఉప సర్పంచ్ ఇట్టె క్రిష్టా పాల్గొన్నారు.



విద్యుత్ ఆధునీకరణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

డాక్టర్ బత్తులకు శుభాకాంక్షలు



బత్తులకు శుభాకాంక్షలు చెబుతున్న జాలిరెడ్డి

సింగరాయకొండ: వైఎస్సార్ టీఎఫ్ గౌరవాధ్యక్షుడు కేశవరపు జాలిరెడ్డి బుధవారం వైఎస్సార్ సీపీ వైద్య విభాగం డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. వరుసగా రెండోసారి వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికై న బత్తులకు జాలిరెడ్డి, వైఎస్సార్ టీఎఫ్ నాయకులు బుధవారం పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు వై శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రామకృష్టారెడ్డి, నాయబ్ రసూల్ పాల్గొన్నారు.

తీరప్రాంత భద్రతకు సహకారం అందించాలి



తీరంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

సింగరాయకొండ: తీరప్రాంత భద్రతలో మత్స్యకారులు తమవంతు సహకారం అందించాలని రిజర్వ్ పోలీసు అధికారి హరిబాబు కోరారు. మండలంలోని పాకల, ఊళ్లపాలెం సముద్ర తీరాన్ని బుధవారం సాగర్ కవచ్ కార్యక్రమంలో భాగంగా ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. తీరప్రాంత భద్రతలో మత్స్యకారులు, మెరైన్ పోలీసులు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో మెరైన్ ఎస్సై పి.ఈశ్వరయ్య, వివిధ శాఖలకు చెందిన 56 మంది పోలీసులు పాల్గొన్నారు.

పాఠకుల సంఖ్య పెంచాలి



టంగుటూరులో రికార్డులు పరిశీలిస్తున్న ఆదిలక్ష్మి

టంగుటూరు/జరుగుమల్లి: గ్రంథాలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి సూచించారు. టంగుటూరు, జరుగుమల్లిలోని గ్రంథాలయాలను బుధవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రంథాలయాలకు ఎక్కువ మంది పాఠకులు వచ్చేలా చూడాలన్నారు. దసరా సెలవుల్లో విద్యార్థుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆమె వెంట లైబ్రేరియన్లు గుమ్మడి వర్ధన రాజు, లక్ష్మీ వెంకట సరసమ్మ ఉన్నారు.

పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం



కాకుటూరివారిపాలెంలో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు



పైరెడ్డిపాలెంలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న నాయకులు

టంగుటూరు: జగనన్న ఆరోగ్య సురక్ష గొప్ప కార్యక్రమమని, పైసా ఖర్చు లేకుండా మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కాకుటూరివారిపాలెం ఎంపీయూపీ పాఠశాలలో వైద్య శిబిరానికి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అంగన్‌వాడీ స్టాల్‌ను సందర్శించారు. 347 మందిని వైద్యులు పరీక్షించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, బాలాజీ అశోక్, రెహానా, ప్రదీప్ కుమార్, గౌతమి, సీహెచ్ఓ మాతయ్య, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, మేదరమిట్ల భరత్‌రెడ్డి, ఎంపీటీసీ టి. నవనీతమ్మ, గ్రామ కన్వీనర్ మేడికొండ రంగయ్య, మాజీ ఎంపీటీసీ అద్దంకి శేషయ్య, బత్తుల శివరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

= పొన్నలూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామాల్లోని నిరుపేద ప్రజలకు వరంలా మారిందని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పైరెడ్డిపాలెం గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. అంగన్‌వాడీ స్టాల్‌ను నాయకులు, అధికారులు సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతి రెడ్డి, సర్పంచ్ కర్నా సావిత్రి, ఎంపీడీఓ కల్పన, పీహెచ్‌సీ డాక్టర్లు కీర్తి, కృష్ణచైతన్య, కర్నా మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ కళ్యాణ మండపానికి స్థలం కేటాయింపు

సింగరాయకొండ: సింగరాయకొండలో నిర్మించనున్న టీటీడీ కళ్యాణ మండపానికి పాతసింగరాయకొండలోని వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన 1.07 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ మేరకు సంబంధిత పత్రాలను ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పామర్తి మాధవరావు, ఈఓ పి.కృష్ణవేణి బుధవారం టీటీడీ అధికారులకు అందజేశారు. ఆలయ చైర్మన్, ఈఓ మాట్లాడుతూ.. సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో కళ్యాణ మండపం నిర్మిస్తుండగా, దాతల సహకారంతో రూ.50 లక్షలను టీటీడీకి అందించినట్లు వివరించారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. కళ్యాణ మండపం పైకప్పునకు రేకుల బదులు శ్లాబు వేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి చెప్పారు. దేవదాయశాఖ విజయవాడ టాస్క్‌ఫోర్స్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి శివాజీ, టీటీడీ తహసీల్దార్ మధుసూదనరావు, ఏఈ సుధీర్, ఆలయ ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు, యన్నాబత్తిన చిన్నా, చిమట శ్రీను, మట్టా సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



టీటీడీ అధికారులకు స్థల పత్రాలు అందజేస్తున్న ఆలయ చైర్మన్ మాధవరావు

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

టంగుటూరు: పొగాకు రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని టుబాకో బోర్డు ఆర్ఎం లక్ష్మణరావు సూచించారు. స్థానిక వేలం కేంద్రం పరిధిలోని పొగాకు రైతులకు బుధవారం వేలం కేంద్రం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఎం మాట్లాడుతూ.. ప్రపంచ పొగాకు ఉత్పత్తి గణాంకాలను వివరించారు. పరిమితికి మించి పొగాకు సాగు చేయరాదని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ పంటలైన మినుము, కంది, పెసర, వేరుశనగ, మొక్కజొన్న, బొబ్బర్లు, వాము, ధనియాలు పండించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు, ఎస్జీఓ సిద్దరాజు, ఉద్యానవన ప్రిన్సిపాల్ డాక్టర్ శారద, స్పెషలిస్ట్ ఆదిలక్ష్మి, ఆర్ఎం కార్యాలయ ఎస్జీఓ తులసి, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఆర్ఎం లక్ష్మణరావు

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

హనుమంతునిపాడు: పార్టీలకతీతంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండలంలోని ఎలికవారిపల్లి, నల్లగండ్ల, ఆవులవారిపల్లి గ్రామాల్లో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీల్లో 99 శాతానికి పైగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. సంక్షేమ పథకాల అమలులో చరిత్ర సృష్టించారని కొనియాడారు. నాడు–నేడుతో ప్రభుత్వ పాఠశాలలన్నీ సుందరంగా తీర్చిదిద్దారన్నారు. టీడీపీ అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భూస్థాపితం అవుతుందన్నారు. వలంటీర్ల వ్యవస్థతో సంక్షేమ పథకాలన్నీ ఇంటి ముంగిటకే వచ్చి చేరుతున్నాయన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, గ్రామ సర్పంచ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వి.గురుప్రసాదు, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, మండల సర్పంచ్ సంఘ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, నల్లగండ్ల సర్పంచ్ బత్తుల శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: రానున్న ఎన్నికల్లో అందరూ సమన్వయంగా పనిచేసి ప్రతి బూత్‌లో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజార్టీని తీసుకుని రావాలని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో పామూరు మండలం అయ్యవారిపల్లి,బోడవాడ, అయ్యన్నకోట పంచాయతీల ప్రజాప్రతినిధులు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందచేసిన సంక్షేమ పకాలను ప్రతి ఇంట్లోని లబ్ధిదారునికి వివరించి, ఫ్యానుగుర్తుకు ఓటు వేసేలా చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, ఆయా పంచాయతీల ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



ఎలికవారిపల్లిలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

పనుల గుర్తింపులో ప్రజల భాగస్వామ్యం

టంగుటూరు/జరుగుమల్లి: ఉపాధి హామీ పనుల గుర్తింపులో ప్రజలు భాగస్వాములు కావాలని క్వాలిటీ కంట్రోల్ డీఈ పంచాల శాంతిరామ్ కోరారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టేందుకు గుర్తించాల్సిన పనులపై స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో టంగుటూరు, సింగరాయకొండ మండలాల ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వ్యవసాయ సహాయకులు, హార్టికల్చర్ అసిస్టెంట్లు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. క్వాలిటీ కంట్రోలర్ డీఈ మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో అభివృద్ధికి అవసరమైన పనులు గుర్తించాలని చెప్పారు. వర్షం నీరు వృథా కాకుండా ప్రణాళికలు రచించాలన్నారు. ఏపీఓలు సుభాషిణి, కొక్కిలిగడ్డ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ–క్రాప్ తప్పనిసరి

కొండపి(సింగరాయకొండ)/మర్రిపూడి: రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్, ఈకేవైసీ చేయించుకోవాలని జేడీఏ ఎస్.శ్రీనివాసరావు సూచించారు. కొండపి మండలం పెట్లూరు ఆర్బీకేను బుధవారం ఆయన తనిఖీ చేశారు. తరువాత గ్రామంలో పర్యటించి ఈ–క్రాప్ ప్రయోజనాలను రైతులకు వివరించారు. వ్యవసాయాధికారి విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు. మర్రిపూడి మండలం వేమవరంలో ఈ–క్రాప్, ఈకేవైసీ నమోదు ప్రక్రియను ఏఓ సీహెచ్ వెంకటేష్ పరిశీలించారు.

ఘనంగా అమృత కలశయాత్ర

మర్రిపూడి/జరుగుమల్లి: భారతదేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులకు వందనం సమర్పిస్తున్నట్లు ఎంపీపీ వాకా వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు అమృత కలశ యాత్ర నిర్వహించారు. ఏఓ ఖాసింపీరా, ఎంఈఓ డీఆర్ ప్రసాద్‌రెడ్డి, మాచేపల్లి నాగయ్య, తూగుట్ల నర్సారెడ్డి, సర్పంచ్‌లు కె.భాస్కర్, తిరుపతమ్మ ఇనుకొల్లు మాదిరెడ్డి, ఇనుకొల్లు శ్రీనివాసరెడ్డి, మురళి, ప్రధానోపాధ్యాయులు రెబ్బా వెంకటేశ్వర్లు, నరసింహరావు, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్న కలశాలను డిల్లీకి తరలించనున్నామని ఎంపిడిఓ కె.జలజాక్షి బుధవారం తెలిపారు. మాతృభూమి కోసం సర్వస్వం త్యాగం చేసిన వారికి ప్రతి ఒక్కరూ రుణపడి ఉండాలని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యన్నారాయణ పేర్కొన్నారు. ఏపీఓ కె.నాగరాజు, ఎంఈఓ నాగేంద్ర వదన్, సచివాలయ, వైద్య, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో భాగస్వాములు కావాలి

సీఎస్‌పురం (పామూరు): స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, ఎంపీడీఓ సీహెచ్.రామచంద్రరావులు అన్నారు. నామట్టి నాదేశం, అమృత్ కలశ యాత్ర కార్యక్రమం బుధవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ స్కూల్ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మట్టి, బియ్యం సేకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరామ పద్మావతి, పీఎస్ ఎస్.రాంప్రసాద్, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ అధ్యక్షుడు మేడెబోయిన అటేలయ్య, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి బజాజ్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

చురుగ్గా భూ సర్వే



ఇమ్మడిచెరువులో భూసర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్ వాసు

వెలిగండ్ల: భూసర్వేతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహసీల్దార్ ఎస్ వాసు అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువు, కొట్టాలపల్లి గ్రామ సచివాలయాల పరిధిలో భూ సర్వే ప్రక్రియ బుధవారం చురుగ్గా సాగుతోంది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్ వాసు మాట్లాడుతూ భూసర్వేతో ప్రతి రైతుకు సంబంధించిన భూమి హద్దులు తెలుసుకోవచ్చన్నారు. భూవివాదాలు తలెత్తినపుడు సర్వే చేసిన రికార్డులు ఆధారంగా వారికి సరైన, చట్టపరమైన న్యాయం, రక్షణ కల్పించడం, పంటలకు సంబంధించిన వివరాలు తెలుసుకునేందుకు సర్వే ఉపయోగపడుతుందన్నారు. డీటీ నాగార్జునరెడ్డి, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి, విలేజ్ సర్వేయరు పాల్గొన్నారు.

టెన్నికాయిట్ పోటీలకు లక్ష్మీ నరసాపురం విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులతో హెచ్‌ఎం

పామూరు: టెన్నికాయిట్ రాష్ట్రస్థాయి పోటీలకు మండలంలోని లక్ష్మీనరసాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం సయ్యద్ ఇసాక్ తెలిపారు. జిల్లాలోని ఆలకూరపాడు జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొన్న లక్ష్మీనరసాపురం విద్యార్థులు అండర్ 14 విభాగంలో జే.రాజేష్, అండర్17 విభాగంలో సీహెచ్.లోకేష్‌లు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

పోతు కొండారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే బుర్రా

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డిని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. ఇటీవల పోతు కొండారెడ్డి కంటి ఆపరేషన్ చేయించుకుని తక్కెళ్లపాడులోని ఇంట్లోనే ఉంటున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుర్రా బుధవారం పోతు కొండారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఏరువారిపల్లి విద్యార్థిని

కనిగిరి రూరల్: రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలకు మండలంలోని ఏరువారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికై ంది. త్రోబాల్ అండర్ 17 బాలికల విభాగంలో ఏరువారిపల్లి పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని ఉమ్మడి శిరీషా ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ హజరత్‌రెడ్డి తెలిపారు. త్వరలో అనంతపురంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో ఆడనుంది.

బాలికల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కనిగిరి రూరల్: బాలికల రక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలు అమలు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో వివిధ సంస్థల ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.లీలావతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ బాలికా రక్షణ, పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సుమతి, ధనలక్ష్మి, నాగమల్లేశ్వరి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మంద్రు రమేష్, నాగేంద్ర పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

కనిగిరి రూరల్: వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య పరిష్కారంలో భాగంగా పట్టణంలోని సూరపాపిరెడ్డి నగర్, తదితర ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. స్థానికులు తాగునీరు, రోడ్లు, కాలువలు, పారిశుధ్యం తదితర సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. సచివాలయ సిబ్బంది, ఎస్‌కే షంషీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్‌డీడీ

కనిగిరి రూరల్: మున్సిపల్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ టి.మధుకుమార్ బుధవారం కనిగిరి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో టీపీఓ, సచివాలయ వార్డు ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం చైర్మన్ మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆర్‌డీడీని కలిసి పలు సమస్యలను విన్నవించారు. కమిషనర్ డీవీఎస్ నారాయణరావు ఉన్నారు.